మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 192 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## 20న తెలంగాణ కేబినెట్ భేటీ



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈ నెల 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.


# హైడ్రాకు చట్టబద్ధత

- త్వరలో ఆర్డినెన్స్
- ముమ్మాటికీ ఇది చట్టబద్ధ సంస్థనే
- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి



హైదరాబాద్, (ప్రజా మంటలు): హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కార్య నిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబోతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు మిగతా 2లో..





## మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మలుస్తాం

- ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించింది
- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సీఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉంది: డిప్యూటీ సీఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక

కరీంనగర్ (ప్రజా మంటలు): తెలంగాణలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా మలుస్తామని డిప్యూటీసీఎం భట్టి తెలిపారు.శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని అన్నారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేదనన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్ లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి మిగతా 2లో..



సీఎం స్వయంగా వచ్చినా...

- వైద్యుల నిరసన శిబిరానికి నేరుగా వచ్చిన మమత
- వారితో పలు అంశాలపై చర్చించిన సీఎం

కోల్‌కతా (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న జూనియర్ వైద్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. మిగతా 2లో..

## దిగుమతి సుంకాల పెంపుతో.. కొండెక్కనున్న వంట నూనె..



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): పండగల సీజన్ ప్రారంభం కానున్న వేళ సామాన్యుల నెత్తిన మరో భారం పడేలా కన్పిస్తోంది. వంట నూనెల పై దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచింది.చౌక దిగుమతుల కారణంగా దేశీయంగా నూనె గింజల ధరలు పడిపోతున్న నేపథ్యంలో స్థానిక రైతులకు ప్రయోజనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది.ముడి పామాయిల్, సోయా బీన్, సన్‌ఫ్లవర్ నూనెపై ఇప్పటివరకు ఎలాంటి దిగుమతి సుంకం లేదు. తాజాగా దీన్ని 20శాతానికి పెంచుతున్నట్లు కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇక, రిఫైన్డ్ పామాయిల్, సోయా బీన్, సన్‌ఫ్లవర్ నూనెపై దిగుమతి సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5శాతానికి పెంచారు. వీటికి అగ్రికల్చర్ సెస్ అదనంగా వర్తిస్తుంది. ఈ పెంపుతో దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లలో వంట నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు."దేశీయంగా సోయా, ఇతర నూనెగింజల సాగు రైతులకు ప్రయోజనం కల్పించేలా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రైతులకు లబ్ధి చేకూరనుంది. మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం పడకుండా దేశీయ ఉత్పత్తిని పెంచేలా ఈ చర్యలు దోహదం చేస్తాయి" అని ఓ కేంద్ర ప్రభుత్వ అధికారి వెల్లడించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నూనె గింజల సాగు ఎక్కువగా ఉంటుంది.ఇదిలా ఉండగా.. ఉల్లి, బాస్మతి బియ్యం ఎగుమతులపై కనీస ఎగుమతి ధరను కూడా కేంద్రం ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఎగుమతులకు ఊతమిచ్చి రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అలాగే ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించినట్లు పేర్కొంది. ఎగుమతులకు ఊతమిచ్చి రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అలాగే ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించినట్లు పేర్కొంది.

### పాలీట్రిక్స్

నింగికెగిసిన అరుణ
పతాకం మన ఏచూరి ,
ఎర్రదండుకు అండగా
కడదాక తన ఊపిరి !

నియమ నిబద్ధతకు
మారుపేరు నీవన్నా,
చట్టసభల్లో నీ గళం
పేద లోకానికే పెద్దన్నా,

- న్యాలకంటి నారాయణ
9346200066

## సీఆర్‌పీఎస్ బేస్‌క్యాంపుపై మావోయిస్టుల దాడి

- అనంతరం ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి



దుమ్ముగూడెం (ప్రజా మంటలు): ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలపై మావోయిస్టులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దీన్ని భద్రతా బలగాలు గట్టిగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. మావోయిస్టు కమాండర్ హిడ్మా స్వస్థలమైన పూర్వాతి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపిన వివరాల ప్రకారం.. జాగుర్‌గుండా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలీసుల బేస్ క్యాంపుపై మావోయిస్టులు ఆకస్మికంగా దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి క్యాంపు సమీపంలో మోహరించిన మావోయిస్టుల బృందం ఒక్కసారిగా 15- 20 సార్లు యూబీజీఎల్‌తో (అండర్ బారెల్ గ్రానెడ్ లాంచ్) దాడికి పాల్పడినట్లు తెలిపారు. అయితే మావోయిస్టులు దాడి మిగతా 2లో..

### ప్రజా నాడి




## ఎకెజి భవన్‌కు ఏచూరి భౌతిక కాయం

దివంగత నేతకు లెఫ్ట్ నేతల నివాళి

నివాళి అర్పించిన సోనియా తదితర నేతలు 8లో..

## ఉగ్రవాదం వెంటిలేటర్‌పై ఉంది

- జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోదీ

శ్రీనగర్ (ప్రజా మంటలు): జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ లాంటి అందమైన ప్రాంతాన్ని వారసత్వ రాజకీయాలు దెబ్బతీశాయని విమర్శించారు. అందుకే పరివారవాదుల రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆ రోజులు ముగిశాయని చెప్పుకొచ్చారు. జమ్ముకశ్మీర్?లోని దోడా జిల్లాలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రధాని మోదీ శనివారం ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్ముకశ్మీర్ విదేశీ శక్తులకు లక్ష్యంగా మారింది'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్ముకశ్మీర్ విదేశీ శక్తుల లక్ష్యంగా మారిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఆ తర్వాత పరివారవాదులు ఈ ప్రాంతాన్ని వంచన చేయడం ప్రారంభించారని విమర్శించారు. గతంలో జమ్ముకశ్మీర్?లో పరివారవాదులు తమ పిల్లలను ప్రాజెక్ట్ చేసి కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వలేదని ఆరోపించారు. అందుకే తాము కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు జమ్ముకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టి పెట్టాయి. జమ్ముకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి. జమ్ముకశ్మీర్ ప్రస్తుతం రాళ్లదాడులు లేవు. గతంలో ఉగ్రమూకలు విసిరిన రాళ్లు కొత్త జమ్ముకశ్మీర్?ను సృష్టించడానికి ఉపయోగించాం." అని నరేంద్ర మోదీ వెల్లడించారు."దాదాపు 2000 సంవత్సరం నుంచి జమ్ముకశ్మీర్ లో పంచాయతీ ఎన్నికలు జరగలేదు. కొత్త నేతలకు అవకాశం రాలేదు. అందుకే కొత్త నాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని నేను ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. జమ్ముకశ్మీర్ లో అప్రకటిత కర్ఫ్యూలు గతంలో ఉండేవి. లాల్ చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు ప్రజలు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి. ఆ రోజులు ముగిశాయి." అని ప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీలో



మొదటి పేజీ తరువాయి

# హైడ్రాకు చట్టబద్ధత

వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..' తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. దీనిపై కొంత మంది న్యాయస్థానాలకు సైతం వెళ్లారు. హైడ్రా చట్టబద్ధమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటివి ఎన్నో ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే ఏర్పాటయ్యాయి. అక్టోబర్ లోపు హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది. త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి. వాల్టా, మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు సైతం హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని చెప్పారు.

## మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మలుస్తాం

పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొసం భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బిఆర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఆర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్స్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్ కి ఈ బ్జడెట్ లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థికమంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

## సీఆర్‌పీఎస్ బేస్‌క్యాంపుపై మావోయిస్టుల దాడి

ప్రారంభించిన వెంటనే భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని, దీంతో వారు పారిపోయారని పేర్కొన్నారు.అనంతరం శనివారం తెల్లవారుజాము నుంచి అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. బస్తర్ ఫైటర్లు, డీఆర్జీ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొని మావోయిస్టుల కోసం వేట సాగించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. పోలీసుల ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున ఆయుధాలు, మావోయిస్టుల సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.



సీఎం స్వయంగా వచ్చినా...

ఈక్రమంలో శనివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడారు. స్వయంగా ఆమె నిరసన శిబిరానికి వెళ్లి.. వైద్యులు తిరిగి విధుల్లో చేరాలని కోరారు.ఈ హత్యాచార ఘటనను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం 'స్వస్థ భవన్' ఎదుట జూనియర్ వైద్యులు గత నెల రోజులుగా ఆందోళన సాగిస్తున్న విషయం తెలిసిందే. మధ్యాహ్నం నిరసన శిబిరానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెళ్లారు. ఆమెను చూడగానే 'న్యాయం కావాలి' అంటూ జూనియర్ వైద్యులు నినాదాలు చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో నేనూ విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు. కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నా. భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్ చేసేందుకు వచ్చా. ఇక్కడికి నేను ముఖ్యమంత్రిగా రాలేదు. మీ దీదీగా వచ్చా. నాకు సీఎం పదవి ముఖ్యం కాదు. కానీ, నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడపట్లేదు కదా. బాధితురాలికి న్యాయం జరగాలనే నేనూ కోరుకుంటున్నా' అని మమతా బెనర్జీ అన్నారు. 'ఎండా, వానల్లోనూ మీరు రోడ్లపై ఆందోళన చేస్తుంటే నేను ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నా. మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనం చేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీ కర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దు చేస్తున్నా. దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని సీబీఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే.. చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లో చేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోం' అని మమతా బెనర్జీ కోరారు. అయితే, తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకు రాజీకొచ్చే ప్రసక్తే లేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సీఎం అక్కడినుంచి వెళ్లిపోయారు.

# ఫిరాయింపులకు ఆద్యుడు కేసీఆరే..

**- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇవ్వలేదా?**

**- ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నదీ భారాసానే..**

**- మండిపడ్డ మంత్రి పొన్నం**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు."అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా?" అని పొన్నం ప్రశ్నించారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయంగా ప్రత్యర్థిని కత్తితో పొడవటానికి వస్తే ఎవరూ ఊరుకోరని, తిరిగి ఎదురుదాడి చేస్తారని అదే రాజనీతి అని అన్నారు. కేసీఆర్ .. రేవంత్‌ని పొడవడానికి వస్తే చూస్తూ ఊరుకుంటారా? ప్రభుత్వాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత రేవంత్‌రెడ్డికి ఉంటుందని పేర్కొన్నారు. భారాస నేతలకు అధికారం పోయేసరికి నిద్రపట్టడంలేదని...కల్లు తాగిన కోతి మాదిరిగా ఆ పార్టీ ఎమ్మెల్యేల పద్ధతి ఉందని విమర్శించారు. ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కేసీఆర్ అని, సీఎల్పీ విలీనం కూడా కేసీఆరే తెచ్చారని ధ్వజమెత్తారు.

# పాడిపై దాడి దారుణం

**- ఆ సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి**

**- వందరోజుల్లో గ్యారెంటీలు అని మోసం చేశారు**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు.పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన పిఎసి పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.




**సొంత రాష్ట్ర విద్యార్థులను నాన్ లోకల్ చేస్తారా!**

రాష్ట్రంలోఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల పక్రియకు బ్రేకులు పడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వైద్య విద్యను అభ్యసించాలని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థుల జీవితాలతో ఏమిటీ చెలగాటమని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో అడ్మిషన్ల పక్రియ కొనసాగుతుంటే.. తెలంగాణలో మాత్రం ఇంకెంత కాలం ఈ సందిగ్ధమని నిలదీశారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల పక్రియకు బ్రేకులు పడటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. విద్యార్థులను ఆగం చేసి.. ఇంకెంత కాలం దీన్ని సాగదీస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలను నాన్ లోకల్స్ గా మార్చి, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పెద్దపీట వేసే జీవో 33 అమలు కోసం కాంగ్రెస్ సర్కారు ఎందుకింత మొండిపట్టు పడుతోందని నిలదీశారు. స్థానికతను నిర్ధారించే విషయాన్ని ప్రభుత్వం ఎందుకింత వివాదాస్పదం చేస్తోందని అడిగారు. రోజురోజుకూ ఇంకా ఎందుకు న్యాయపరమైన చిక్కుల్లోకి నెడుతోందని ప్రశ్నించారు. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలు కంటున్న వేలాది మంది తల్లిదండ్రుల ఆకాంక్షలను దెబ్బతీసే గొడ్డలిపెట్టు లాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఇకనైనా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సమైక్య రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే.. స్వరాష్ట్రంలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుని వాటి సంఖ్యను 34కు పెంచుకున్నది ఇందుకేనా అని ప్రశ్నించారు. జిల్లాకో మెడికల్ కాలేజీ నినాదాన్ని బీఆర్ఎస్ హయాంలో నిజం చేస్తే.. కాంగ్రెస్ సర్కారు రాగానే దారుణంగా నీరుగారుస్తోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఎంబీబీఎస్ ను సీట్లను ఏకంగా 8915కు పెంచుకుని రాష్టాన్ని డాక్టర్ల ఫ్యాక్టరీగా తీర్చిదిద్దితే, ఆ సమున్నత లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. నాటి కేసీఆర్ విజన్‌కు.. నేటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో గ్రహణం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నీట్ అడ్మిషన్లలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. ఆలిండియా కోటా కింద రెండో రౌండ్‌కు రిజిస్ట్రేషన్ల పక్రియ కొనసాగుతున్నది. కొత్తగా కాలేజీలు మంజూరైన నేపథ్యంలో గడువును పెంచారు. ఇందులో తెలంగాణ నుంచి నాలుగు కాలేజీలు ఉన్నాయి. మహేశ్వరం, మెదక్, కుత్బుల్లాపూర్, యాదాద్రిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఆలిండియా కోటా కింద 28 సీట్లను రిజర్వ్ చేశారు. రెండో రౌండ్‌లో ఈ సీట్లను కూడా జతచేశారు. కానీ రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీట్ల భర్తీ మాత్రం నిలిచిపోయింది. 'స్థానికత'ను నిర్ధారించడంలో ప్రభుత్వం విఫలం కావటం, హడావుడిగా జీవో33ను తీసుకురావటంతో అడ్మిషన్ల పక్రియ న్యాయవివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీంతో సొంత రాష్ట్రంలో వైద్యవిద్య చదవాలన్న వేల మంది విద్యార్థుల కల త్రిశంకుస్వర్గంలో ఊగిసలాడుతున్నది.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు

**- ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**

**- ప్రజావాణిలో గల్ఫ్ కార్మికలు వినతులకు సెల్**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేసింది. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల ఎమ్మెల్యేలు, నేతలతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చనిపోయిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని చర్చించారు. ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో మొత్తం 5 అంశాలపై చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గల్ఫ్ కార్మికుల కమిటీలో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఈ కమిటీలో సభ్యులుగా నియమించాలని.. ఈ మేరకు జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహించడంపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సెప్టెంబర్ 20 నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో కళాశాలలో చదవాలని అనుకునే వారికి వందశాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇచ్చేలా సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు సైతం రూ. 1 లక్ష ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని సూచించింది. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2 , 2014 లేదా ఎప్పటినుంచి తీసుకోవాలనే దానిపై కమిటీలు పలు సూచనలు చేశాయి. గల్ఫ్ లో మృతి చెందిన వేములవాడ నియోజకవర్గానికి చెందిన 2 కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని పలువురు ఎమ్మెల్యేలు సైతం సూచించారు. ఇటీవల సింగపూర్, మలేషియాలలోని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా.. టీపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్ లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయి. సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకి వస్తాయని కొందరు బదులిచ్చారు. తెలంగాణ లో 150 ట్రెడ్ లైసెన్స్ మన్



పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయి. టాంటం, న్యాక్, సెట్విన్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని, ఇకపై అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటివరకూ గల్ఫ్ కార్మికులు ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని ఇక్కడికి రప్పించడానికి 7 రోజులకు పైగా పడుతోందని.. కనీసం 48 గంటల్లో డెడ్ బాడీ వచ్చేలా చూడాలని కోరారు. కేరళ రాష్ట్రంలో దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ ఉందని, వారి పాలసీని అధ్యయనం చేయాలని సమావేశంలో చర్చించారు. కేరళలో గల్ఫ్ కార్మికుల ద్వారా జీడీపీకి చాలా వస్తుందని తెలంగాణలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బీఆర్ఎస్

## కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొన్నం

## రాజకీయాలకు అతీతంగా నిమజ్జనం

## అందరూ శాంతియుతంగా పాల్గొనాలని వినతి

హైదరాబాద్ (ప్రజా మంటలు):
ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా? అని పొన్నం ప్రశ్నించారు. ఐక్యతకు హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తోందని, ఎక్కడైనా అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరించాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. 17న జరిగే నిమజ్జన వేడుకలు రాజకీయాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. జంటనగరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నిమజ్జనంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వరమే తెలియజేయాలి. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి. 16న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం మతపెద్దలు 17న జరుపుకునేలా అంగీకరించారని మంత్రి పొన్నం పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లాస్థాయిలో అధికారులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ అనుదీప్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా పోలీస్ యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. ఈ వేడుకల్లో మొత్తం 25 వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు.

## అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు

## కౌశిక్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

హైదరాబాద్ (ప్రజా మంటలు):
హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గాంధీ సోదరుడు, కుమారుడు పృథ్వీతోపాటు కార్పొరేటర్లు వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్‌లను నిందితులుగా చేర్చారు. ఈ నెల 12న కౌశిక్‌రెడ్డి నివాసంపై అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు అంటూ ఇంటికే పరిమితం చేసిన పోలీసులు.. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ దాక 9 కిలోమీటర్లు మందీమార్బలంతో అరికెపూడి బయల్దేరినా పోలీసులు చూడనట్టే ఉండిపోయారు. భారీ కాన్వాయ్‌తో కౌశిక్ ఇంటికి చేరిన గాంధీ.. తన అరుచరులతో కలిసి ఆయన నివాసంపై దాడికి పాల్పడ్డారు. టమాటాలు, గుడ్లు, రాళ్లతో విధ్వంసం సృష్టించారు. ఇంటి అద్దాలు పగులగొట్టారు. పూల కుండీలను ధ్వంసం చేశారు.కాగా, ఇదే వ్యవహారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహా 15 మంది ఆయన అనుచరులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఇప్పటికే రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశారు. కౌశిక్‌రెడ్డితోపాటు గచ్చిబౌలి పోలీసులు సైతం ఎమ్మెల్యే గాంధీ, అతడి అనుచరులపై ఫిర్యాదులు చేయడంతో ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దాడి, హత్యాయత్నం చేసినట్టు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయగా, తమ విధులకు ఆటంకం కలిగించినట్టు గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు వేర్వేరు ఫిర్యాదులపై గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు అతడి అనుచరులు ఉప్పలపాటి శ్రీకాంత్, బీ గౌతమ్‌గౌడ్, రాంపల్లి వెంకటేశ్, జీ రాములు, నరేశ్, మేల శివ, రాధిక, మంజుల, చంద్రికగౌడ్, రంగం నాగేందర్‌యాదవ్, డీ వెంకటేశ్ గౌడ్, అశ్రఫ్, రఘునాథ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులపై పలు సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించారంటూ గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై కేసులు నమోదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన గాంధీ, అతడి అనుచరులపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

## సెబీచీఫ్ ముమ్మాటికీ అవినీతి పరురాలే..

## - మరోసారి కాంగ్రెస్ ఆరోపణలు

దిల్లీ (ప్రజా మంటలు):
సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌నికాంగ్రెస్ పార్టీ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. గతంలో చేసిన ఆరోపణలకు ఆమె, ఆమె భర్త శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చిన వేళ.. మరోసారి కొత్త ఆరోపణలతో ముందుకొచ్చింది. సెబీ ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ ఆ పార్టీ నేత పవన్ ఖేరా మరోసారి ఆరోపణలు గుప్పించారు. సెబీలో ఉంటూ 2017 నుంచి 2023 మధ్య లిస్టెడ్ సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారంటూ ఆరోపించారు. 2018-19 పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారని పేర్కొన్నారు.విదేశీ ఫండ్స్‌లోనూ మదుపు చేశారని పవన్ ఖేరా ఆరోపించారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేయగా.. అందులో చైనాకు చెందిన గ్లోబల్ చీ ఓూఅవ చైనా కన్జ్యూమర్, ఇన్వెస్కో చైనా టెక్నాలజీ ఈటీఎఫ్‌లో ఆమె పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. ఈ పెట్టుబడుల గురించి ఆమె ఎప్పుడు ప్రకటించారు? ఈ విషయం ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా? అని నిలదీశారు. అలాగే సెబీ ఛైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసీఐసీఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు.సెబీ చీఫ్‌పై తమ పార్టీ నేత పవన్ ఖేరా తాజా ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోదీపై విమర్శలు ఎక్కుపెట్టింది. సెబీ ఛైర్‌పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోదీకి తెలుసా? అంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. బయటకు పొక్కని సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబీ ఛైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా? భారత్ వెలుపల సెబీ చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా? అంటూ నిలదీశారు. ఒకవేళ తెలిస్తే.. పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబీ ఛైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా? అని అని ప్రశ్నించారు.



# కలిసిమెలసి శాంతియుతంగా ముందుకు సాగుదాం

## - అన్ని మతాలు చెప్పిందీ ఇదే..

## - ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రజా మంటలు):
అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.' అశోక్, నేను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన గిరిజనులు మైనార్టీల గురించి మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉండేది. అసదుద్దీన్ ఓవైసీ కొన్నిసార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషంగా అనిపించేది. ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి. ప్రస్తుతం లోక్‌సభలో ప్రజల గొంతు వినిపించే వారు తక్కువగా ఉన్నారు. జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు లేరు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట. ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం. నగర అభివృద్ధికి కలిసి పని చేయాలి. మూసీ నదిలోకి నగరంలోని చెత్తంతా వస్తోంది. దాని ప్రక్షాళనకు మీ సూచనలు స్వీకరిస్తాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# కాల్వలకు గండ్లతో భారీగా నష్టం

## - కేంద్రానికి నివేదిక అందించాలన్న ఉత్తమ్

హైదరాబాద్ (ప్రజా మంటలు):



రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాల్వలకు తెలంగాణ నీటిపారుదలశాఖ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులతోపాటు శాశ్వత పునరుద్ధరణ దిశగా చర్యలు వేగవంతం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల కాల్వలు, చెరువులకు గండ్లు పడినట్టు గుర్తించారు. అందులో చిన్న నీటిపారుదల పరిధిలోని చెరువులకు 265 చోట్ల గండ్లు పడగా.. 285 చెరువులు దెబ్బతిన్నాయి. అదే విధంగా భారీ నీటిపారుదలతోపాటు మధ్యతరహా ప్రాజెక్టులకు చెందిన కాల్వలకు 132 చోట్ల గండ్లు పడగా.. 83 చోట్ల దెబ్బతిన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ సమీపంలోని పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన వట్టెం పంప్ హౌస్‌లోకి వరదనీరు చేరింది. ఖమ్మం జిల్లాలోనూ వరద ప్రభావంతో భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మునిగిపోయి అందులోని పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువలు, పంప్ హౌజ్‌లు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 45వ జీవో ద్వారా నిధులు మంజూరు చేసింది. అంచనాల తయారీ, పరిపాలనా అనుమతులు, ఆర్థిక అనుమతుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంప్రదింపులు జరిపి, నిర్ణీత వ్యవధిలో పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు నీటిపారుదలశాఖ తెలిపింది. ఖరీఫ్ పంటను కాపాడటంతోపాటు నీటి సరఫరాను కొనసాగించేందుకు చర్యలతోపాటు పూర్తి స్థాయిలో నష్టం అంచనాలను రూపొందించినట్లు వివరించింది. తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.483 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నివేదిక అందించింది. నీటిపారుదల శాఖ పరిధిలో జరిగిన నష్టానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య తరహా 94 ప్రాజెక్ట్‌ల్లో నీటినిల్వలు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# రక్తమోడుతున్న ఘాట్ రోడ్లు

## వరుస ప్రమాదాలతో ప్రజలు బెంబేలు

చిత్తూరు,సెప్టెంబర్14 (ప్రజా మంటలు):
ఘాట్ రోడ్లు రక్తమోడుతున్నాయి. వరుస ప్రమాదాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు. దీంతో ఇప్పుడీ ఘాట్ రోడ్డు పేరు చెబితేనే ఉలిక్కి పడుతున్నారు. ముఖ్యంగా తిరుపతికి దారితీస్తున్న ఘాట్లలో ప్రమాదం పొంచి ఉంది. భారీ ట్రాఫిక్ వల్ల.. అతివేగం కూడా తోడవడంతో ఈ ప్రమాదాలు జరుగుతుండడం వల్ల.. ప్రతీ నెలా పదుల సంఖ్యలో జనాలు ప్రాణాలు వదులుతున్నారు. చిత్తూరు జిల్లాలో మూడు రోజుల్లో మూడు ప్రమాదాలు అది కూడా ఘాట్‌రోడ్లలోనే జరగడం భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఈనెల 12న టమాటా లోడుతో వస్తున్న కంటైనర్ లారీ.. ఘాట్ రోడ్డు మలుపులో అదుపుతప్పి ఇన్నోవా కారుపై ఒరిగి పడింది. దీంతో ఇన్నోవా కారు అణిగిపోయి అందులో ఉన్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాకరాపేట ఘాట్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పీలేరు మీదుగా తిరుపతికి వస్తూ మార్గమధ్యంలో భాకరాపేట ఘాట్ రోడ్డు మొదటి మలుపులో అదుపు తప్పి పక్కనే ఎదురు వెళుతున్న ఇన్నోవా కారుపై ఒరిగిపోయింది. తిరుమల వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యారు.ఈనెల 13 అంటే.. శుక్రవారం.. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలోని బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ వద్ద బస్సు, లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయారు. మరో 30 మంది గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును.. ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డులో అతివేగంతో వచ్చిన లారీ అదుపుతప్పి డివైడర్ దాటి పక్క రోడ్డులో వస్తున్న బస్సును ఢీకొట్టింది. అనంతరం రెండు వాహనాలు మరో లారీ మీదకు దూసుకెళ్లాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటుగా ఏడుగురు చనిపోయారు. లారీలోని ఇనుప చువ్వల కింద ఇరుక్కుని కొంతమంది చనిపోయారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. చికిత్స కోసం వారిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో బాధితుల ఆక్రందనలతో ఆస్పత్రి ప్రాంగణం వద్ద ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది.ఇక శనివారం మరో ప్రమాదం అదే ఘాట్‌రోడ్డులో జరిగింది. శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి అతి దగ్గర్లో కారు ప్రమాదానికి గురైంది. తిరుపతి వెళ్తొస్తున్న ఓ కుటుంబం ఈ ప్రమాదానికి బలైంది. బంగారుపాళ్యం మండలం గాజులపల్లి మొగలి ఘాట్‌కు దగ్గర్లో కారు టైరు ఒక్కసారిగా పేలడంతో డివైడర్‌కు ఢీకొట్టింది. ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా.. ఐదుగురు గాయపడ్డారు. వారిలో ఓ చిన్నారి ఉంది. తిరుమలకు వచ్చి బెంగళూరుకు తిరిగి వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.



# దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

## విస్తరిస్తున్న నైరుతి పవనాలు

## ఉత్తరాదిలో పలుచోట్ల భారీ వర్షాలు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
దేశంలో నైరుతి రుతుపవనాలు పర్వతాల నుంచి మైదానాల వరకు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నేడు, రేపు కూడా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని గంగా తీరాలలో సెప్టెంబర్ 15 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఇది కాకుండా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, సిక్కిం, మహారాష్ట్ర, గుజరాత్ అన్ని ఈశాన్య రాష్ట్రాలలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు మిజోరాం, త్రిపుర, అసోం, మేఘాలయ, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాల్లో సెప్టెంబరు 14, 15 తేదీల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని కత్రాలోని త్రికూట పర్వతంపై రోజంతా పొగమంచు కారణంగా మా వైష్ణో దేవి వద్దకు హెలికాప్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అయినప్పటికీ, బ్యాటరీ కార్, రోప్‌వే సేవలు కొనసాగించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 18 వేల మంది భక్తులు అమ్మవారిని కొలుస్తూ భవనం వైపు బయలుదేరారు. జ్యోతిర్మఠం-మలారి రహదారిని మూసివేయడంతో 47 మంది వ్యక్తులు మార్గమధ్యంలో చిక్కుకుపోయారు. పార్థదీప్‌లో కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ హైవే శుక్రవారం రోజంతా మూసివేయబడింది. సిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో శనివారం వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సిమ్లా హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే పశ్చిమ హిమాలయ రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదారులతో సహా 400కి పైగా రహదారులపై ట్రాఫిక్ నిలిచిపోయింది. బద్రీనాథ్ హైవే కూడా రోజంతా మూసివేయబడింది. కేదార్‌నాథ్ ఫుట్‌పాత్ రెండో రోజు కూడా తెరవలేదు. హిమాచల్‌లోని రెండు జిల్లాల్లో ఆకస్మిక వరదల ప్రమాదం పెరిగింది. అదే సమయంలో మైదాన రాష్ట్రాల్లో నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు జలమయమై జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది. ఉత్తరాఖండ్‌లోని కుమావోన్ ప్రాంతంలో వర్షాల కారణంగా పలు ఘటనల్లో ముగ్గురు మహిళలు సహా ఐదుగురు మరణించారు. ఈ మరణాలు లోహాఘాట్, పితోరాఘర్, అల్మోరా, హల్ద్వానీ, సితార్‌గంజ్‌లలో సంభవించాయి. రాష్ట్రంలోని 324 రహదారులు కూడా పర్వతాల నుంచి రాళ్లు, శిథిలాల కారణంగా వివిధ ప్రాంతాల్లో మూసుకు పోయాయి. వీటిలో 185 రోడ్లు కుమావోన్ ప్రాంతంలో ఉన్నాయి. పలు జిల్లాల్లో పాఠశాలలు మూతపడ్డాయి.

## మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్

## అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు

## బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్14 (ప్రజా మంటలు):



మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

# వరదప్రాంతాల్లో సహాయక చర్యలు

## స్వయంగా పర్యవేక్షించిన మంత్రి నారాయణ

విజయవాడ,సెప్టెంబర్14 (ప్రజా మంటలు): విజయవాడ నగరంలోని వరదప్రాంతాల్లో సహాయక చర్యలను మంత్రి నారాయణ పర్యవేక్షించారు. కండ్రిక, బోస్ నగర్, జర్నలిస్టు కాలనీలో మంత్రి నారాయణ సుడి గాలి పర్యటన చేశారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతో పాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై స్వయంగా బైక్ నడుపుకుంటూ మంత్రి పర్యటించారు. నిన్నటి వరకు వరద నీరు ఉన్న ప్రాంతాల్లో శరవేగంగా వందలాది పారిశుధ్య కార్మికులతో క్లీనింగ్ పనులు జరుగుతున్నాయి. జర్నలిస్టు కాలనీలో నిల్వ అన్న వరద నీటిని భారీ మోటార్‌లతో బయటికి పంపింగ్ చేస్తున్న పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ సిటీలో వరద నీరు దాదాపు తగ్గిపోయిం దన్నారు. రేపటికల్లా మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. వరద నీటితో ఇళ్లలో చాలా బురద ఉందని... అన్ని వీధుల్లో ÷ర్ ఇంజిన్‌లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నామని తెలిపారు. డ్రైన్‌లలో ఉన్న సిల్ట్ తొలగింపు కూడా వేగంగా జరుగుతోందన్నారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ కొన్నిచోట్ల జరగలేదని బాధితులు చెబుతున్నారని... అలాంటి చోట్ల మరోసారి ఎన్యుమరేషన్ చేయమని అధికారులను అదేశించామన్నారు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# గులాంగిరీ వదలని తెలంగాణ పాలకులు !

విమోచన దినోత్సవం జరపడం అంటే ప్రభుత్వాలకు ఎందుకు భయం...తెలంగాణ విమోచన దినోత్సవాలపై అధికారంలో ఎవరున్నా ఎందుకు భయపడడం అలవాటు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదలు.. ఇప్పటి వరకు అదే ఆనవాయితీ సాగుతోంది. తెలంగాణ విమోచన ఉద్యమం లేదా రైతాంగ ఉద్యమం అన్నది ముష్కర మూకలను చెండాడిన చారిత్రక సన్నివేశం. ఆ సమయంలో కమ్యూనిస్టులు పోరాటం మరువ లేనిది. తొమ్మిదనరేళ్లు పాలించిన కెసిఆర్ ఈ ఉద్యమాన్ని చిన్నచూపు చూసి, తెలంగాణ ప్రజలను అవమాన పరిచారు. అలాగే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో నడుస్తోంది. తెలంగాణ విమోచన ఉద్యమాన్ని అధికారిక నిర్వహించాలని కమ్యూనిస్టులు డిమాండ్ చేస్తున్నా..ప్రజాపాలన దినోత్సవం పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కప్పదాటు వ్యవహారం ప్రదర్శిస్తోంది. తెలంగాణలో రక్తపుటేరులు పారించిన నవాబులకు గులాములుగా పాలకులు వ్యవసహరిస్తున్నారు. ప్రజల ప్రాణత్యాగాలను చిన్నచూపు చూస్తున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. విమోచనోత్సవం జరుపుకోవడం అంటు రజాకార్ల దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి దాష్టీకాల్లో ప్రాణాలర్పించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన జరిగిన శుభతరుణంగా పరిగణించడంలో తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశుల మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. రష్యా ఉద్యమం కావచ్చు..ఫ్రెంచ్ విప్లవం కావచ్చు...చైనా స్వాతంత్ర్యం కావచ్చు..భారత స్వాతంత్ర్య సంగ్రామం కావచ్చు..అన్నీ ఈ కోవలోకి వచ్చేవే. విమోచన జరిపితే ముస్లింలకు కోపం వస్తుందనో..వారి ఓట్లు పోతాయనో కుంచిత ఆలోచనలు చేసే పాలకుల ఉన్నందుకు సిగ్గుపడాలి. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన రైతాంగ పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా, రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవం జరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు.

దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించింది. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాంను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచ కాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్ వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. అంతకు మించి పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడాని కి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది.

నిజాం లొంగి పోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థానం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతున్న అరాచాకాలను కమ్యూనిస్టులు, రైతులు, మహిళలు ఎదరించి ఎందరో ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యానికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడంతో పాటు,ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడం తో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరవాత విమోచనోత్సవాన్ని పక్కన పెట్టిన కెసిఆర్ చరిత్రహీనుడిగా మిగిలారు. రెండేళ్ల క్రితం కేంద్రం విమోచన దినోత్సవం అధికారికంగా జరపాలని నిర్ణయించి.. ఉత్సవాలను జరిపింది. దీనిని విమోచన దినంగా, స్వాతంత్ర్య దినంగా జరపాలని అన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆనాటి కాంగ్రెస్ నేత, నేటి డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ప్రస్తావించడం గుర్తు చేసుకోవాలి. కానీ నేడు ఎందుకనో వారే ఇప్పుడు తెలంగాణ విమోచన ఉద్యమాన్ని కాదన ప్రజాపాలన అంటూ ఉత్సవం నిర్వహించాలనుకోవడం సిగ్గుచేటు.

## ముగింపు దశకు వినాయక చవితి ఉత్సవాలు

### గంగ ఒడికి సిద్ధం అవుతున్న గణపయ్య



హైదరాబాద్, సెప్టెంబర్14 (ప్రజామంటలు): వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. నిమజ్జనంతో ఈ యేడు ఉత్సవాలు ముగుస్తాయి. తొమ్మిది రోజుల పాటు పూజలను అందుకున్న గణపయ్య పదో రోజైన అనంత చతుర్దశి రోజున నిమజ్జనంతో గంగమ్మ ఒడిలోకి చేరతాడు. గణెశుడిని నిమజ్జనం చేయడానికి ముందుగా చెక్క ఆసనాన్ని సిద్ధం చేయండి. దానిపై స్వస్తిక్ గుర్తుని వేసి గంగాజలంతో శుద్ధి చేయండి. పసుపు రంగు వస్త్రాన్ని పరచి దానిపై వినాయక విగ్రహాన్ని ఉంచి.. కొత్త బట్టలు వేసి పసుపు, కుంకుమ అద్దండి. అనంతరం ఆసనంపై అక్షతలు వేసి గణపతి విగ్రహానికి పూలు, పండ్లు, మోదకం మొదలైన వాటిని సమర్పించండి. బప్పా విగ్రహాన్ని నిమజ్జనం చేసే ముందు పూర్తి నియమ నిబంధలనతో పూజించండి. గణపతి తిరిగి తమ ఇంటికి మళ్ళీ తిరిగి రమ్మనమని ప్రార్థించండి. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి హారతి ఇవ్వండి. ఆ తరువాత గణెశ విగ్రహాన్ని ఆచారబద్ధంగా నిమజ్జనం చేయండి. పుజాదికార్యక్రమాల సమయంలో ఏమైనా తెలిసి తెలియక తప్పులు చేస్తే క్షమించమని గణపయ్యను అడగండి. వచ్చే ఏడాది మళ్లీ ఇంటికి రమ్మనమని ప్రార్థించడం ద్వారా ఉత్సవాలు ముగుస్తాయి.

## నేడు అండమాన్ నికోబార్ !! రేపు గోవా ??



వలసవాద ముద్రల నుంచి దేశాన్ని విముక్తి చేయాలన్న స్ఫూర్తితో, దార్శనికత లో బాగంగా నేడు అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయర్ పేరును "శ్రీ విజయపురం" గా మారుస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వలన భారత దేశంలో చాలా మంది హర్షం వ్యక్తం చేశారు.

ఆ వరసలో రేపటి రోజు గోవా పేరు మార్పు పై కూడా పరిశీలనలో ఉండే ఉంటుంది అని భారత సమాజం కోరుకుంటుంది.

ఈ ప్రాంతానికి మహాభారతంలోనూ, ఇతర ప్రాచీన గ్రంథాలలోనూ గోపరాష్ట్రం, గోవరాష్ట్రం, గోపకపురి, గోపక పట్టణం, గోమంచాల, గోవపురి వంటి పేర్లు వాడబడినాయి.

ఈ విధంగా చాలా పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఈ పరిశీలనలు చారిత్రాత్మకంగా, స్వాతంత్ర్య గా, భోగౌళికంగా ఏ విధానమును సంతరిస్తోంది అని ప్రతీయొక్క భారతీయుడు ఆసక్తి తో చర్చించుకుంటున్నారు. అందులో భాగంగా,

గోవా చారిత్రాత్మకంగా చూస్తే :

గోవా ప్రాంతాన్ని చరిత్రలో మౌర్యులు, శాతవాహనులు, బాదామి చాళుక్యులు, సిల్హార వంశస్థులు, దక్కన్ నవాబులు పాలించారు.

1312 లో ఇది ఢిల్లీ సుల్తానుల వశమైనది.

1370లో విజయనగరరాజు మొదటి హరిహర రాయలు గోవాను జయించాడు.

1469లో బహమనీ సుల్తానులు దీనిని కైవసం చేసుకొన్నారు. అనంతరం బీజాపూర్ నవాబు ఆదిల్‌షా తన రెండవ రాజధానిగా చేసుకొన్నాడు.

1560-1812 మధ్య గోవా ఇంక్విజిషన్ క్రింద స్థానికులు బలవంతంగా క్రైస్తవ మతానికి మార్చబడ్డారు. ఈ నిర్బంధంనుండి తప్పుకోవడానికి వేలాదిగా ప్రజలు ఇరుగుపొరుగు ప్రాంతాలకు తరలిపోయారు. కొద్దిపాటి ఘర్షణ తరువాత సైనిక చర్యతో







ఆపరేషన్ విజయ్ పేరిట భారత దేశంలో విలీనం అయ్యింది.

గోవా స్వాతంత్ర్య గా :

ముఖ్యంగా గోవాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు, విద్యావేత్త అయిన మిత్రా బిర్ పేరు వినబడడం జరుగుతుంది.

గోవా ప్రాంతం పోర్చుగీస్ కాలనీగా ఉన్నప్పుడు ఆమె తన 22 సంవత్సరాల వయస్సులో పన్నెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది.తరువాత బాలికలకు పాఠశాలలను మార్గోవా, వెరెం, కాకోరాతో పాటు గోవాలోని యితర ప్రాంతాలలో ప్రారంభించింది.

ఆమె మహిళలకు వృత్తి విద్యా కేంద్రాలు కూడా స్థాపించింది.

విముక్తి యోధులు టిబి కున్హా, రామ్ మనోహర్ లోహియా లు కూడా ప్రముఖంగా ఉన్నారు.

మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు లో భాగంగా మిత్రా బిర్ పేరు పెట్టడం గా మహిళలను గౌరవించుకోవడం సబబే.

గోవా భోగౌళికంగా :

మాండవి, జువారి, తెరెఖోల్, ఛపోరా, బేతుల్‌అనేవి గోవాలోని నదులు.

జువారి నది ముఖద్వారాన ఉన్న మార్ముగోవా నౌకాశ్రయం మంచి సహజ నౌకాశ్రయం.

జువారి, మాండవి నదులు, అంతటా విస్తరించిన వాటి ఉపనదులు గోవాలో మంచి నీటి వసతి, రవాణా వసతి కలిగిస్తాయి.

ఇంకా కదంబ రాజులు తవ్వించిన 300పైగా పాతకాలపు చెరువులు, 100 పైగా ఔషధిగుణాలున్న ఊటలు ఉన్నాయి.

పడమటి కనుమలులోని కొంకణ తీరాన ఉన్న 101 కి.మీ. సముద్ర తీరము ఉంది.

గోవా నేల ఎక్కువ భాగం ఖనిజలవణాలుగల ఎర్రనేల.




లోపలి నదీతీరాలలో నల్లరేగడి నేల ఉంది. గోవా, కర్ణాటక సరిహద్దులలో మోలెమ్, అన్‌మోడ్ల మధ్యనున్న శిలలు భారత ఉపఖండంలోన అత్యంత పురాతనమైనవాటిలోకి వస్తాయి.

కొన్ని శిలలు 3,600 మిలియన్ సంవత్సరాల పురాతనమైనవని గుర్తించారు.

గోవా లో మొత్తం 14,00,000 జనాభా ఉన్నారు అందులో హిందువులు 65%, కాథలిక్కులు 30%.

మొత్తానికి గోవా కు మాండవి గా, జువారి గా, కదంబ గా, మిత్రా బిర్ గా, సిల్హార గా, గోపరాష్ట్రం, గోవరాష్ట్రం, గోపకపురి, గోపక పట్టణం, గోమంచాల, గోవపురి గా ఎలా మారినా వలసవాద ముద్రల నుంచి దేశాన్ని విముక్తి చేయాలన్న స్ఫూర్తితో, దార్శనికతతో హైందవ దేశ ధర్మం నిలబడేలా చేయగలిగే ఏ నామధేయం అయినా, కార్యమైనా ఎంతో గొప్పగా సార్థకత గా నిలబడిపోతుంది.

సిరిసిల్ల. రాజా విక్రాంత్ శర్మ.
9963349493

# ప్రజల అకాంక్షలను చట్టాలుగా తెస్తున్నాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

(రామ కిష్టయ్య సంగన భట్ల)





ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): ప్రజల అకాంక్షలను చట్టాలుగా మార్చి ప్రజాపాలన అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ధర్మారం మండలంలోని మేడారం, కటికేనపెల్లిలో 33/11 సబ్ స్టేషన్ల శంకుస్థాపన, ధర్మారం మార్కెట్ యార్డులో గొల్లపెల్లి, ధర్మారం, వెల్గటూర్ మండలాలకు చెందిన నూతన మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని, రుణమాఫీ విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదనీ, రైతుల పక్షాన ఇన్సూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లించనుందనీ, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామని, మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని, దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...త్వరలో పత్తిపాక రిజర్వాయర్ కోసం కార్యాచరణ చేస్తామని, అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో మార్పు కోసం ముందుకు వెళ్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పొట్లాడుకుంటే కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారనీ, సాంకేతిక జాప్యంతో రుణ మాఫీ ఆలస్యం అవుతుందనీ,నూటికి నూరుశాతం అమలు చేసి తీరుతామని, అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలాగ పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ధర్మపురి నియోజక వర్గానికి ఒక ఐటిఐ కలశాలను మంజూరు చేయాలని, పత్తిపాక రిజర్వాయర్ పనులను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, చెగ్యం ముంపు బాధితులకు పరిహారం మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నమని, ఇటీవలే ముక్కట్రావ్ నిర్వాసితులకు పరిహారాన్ని మంజూరు చేయించి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని,రాని వారికి కూడా త్వరలోనే పరిహారం అందేల చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఏకాదశి వేడుకలు

## ధర్మపురిలో భక్తుల దైవ దర్శనాలు





(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): సుప్రసిద్ధ గోదావరీ తీరస్థ ప్రాచీన పుణ్య తీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో, భాద్రపద శుద్ధ ఏకాదశి పర్వ దిన వేడుకలను శనివారం సాంప్రదాయ రీతిలో వైభవంగా జరుపుకున్నారు. దీనినే వామన ఏకాదశి అంటారు. ఆషాఢ శుద్ధ ఏకాద శినాడు విష్ణువు నిద్రకు ఉపక్రమించి, బాద్రపద ఏకాదశికి రెండు నెలలు అయిన సందర్భంగా పక్కకు ఒత్తిగిల్లు తాడు. ఆ ఒత్తిలడం ఎడమనుండి కుడికి కనుక దీనిని "పర్శ్వ పరివర్తినేకా దశి" అని కూడా అంటారు. ఏకాదశి పర్వదిన సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి, ఆర్టీసీ బస్సులలో, ప్రైవేటు వాహనాలలో శనివారం ఉదయాత్పూర్వం నుండి శ్రమకోర్చి ఏతెంచిన భక్తులు, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, గోదావరి మాతను పూజించి, మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం దైవ దర్శనార్థం దేవాలయాలకు తరలి వెళ్ళారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్ ఆధ్వర్యంలో ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఆర్చక పురోహితులు బొజ్జ సంతోష శర్మ, సంపత్ కుమార శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, రాజగోపాల శర్మ, దేవాలయాల అర్చకులు విధివిధాన వేదోక్త, పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పర్వ దిన పూజలు, నిత్య కళ్యాణాదులను నిర్వహించారు. ఏకాదశి తిథి పర్వదినాన వివిధ ఆలయాలలో క్షీరాభిషేకాది కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అశేష భక్తులు ఏకాదశి సందర్భ ప్రత్యేక పూజలలలో పాల్గొన్నారు. శని వార సహిత ఏకాదశి పర్వదిన సందర్భంలో క్షేత్ర ముత్తయిదువులు ప్రత్యేక వ్రతాలను ఆచరించారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి హఠన్మరణం

## అంతిమ యాత్ర కు హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





జమ్మికుంట సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):

సీనియర్ కాంగ్రెస్ నేత జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో హఠన్మరణం చెందాడు. సమ్మిరెడ్డి విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యూ ఐ నేత గా రాజకీయ ప్రస్థానం ప్రారంభం చేసి పీసీసీ మీడియా సెల్ కన్వీనర్ గా ఎదిగాడు. హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజలందరికీ సుపరిచి నేత గా ఎదిగాడు. వైస్సార్ గవర్నమెంట్ లో రెండు దఫాలు మార్కెట్ చైర్మన్ గా పనిచేసాడు. సమ్మిరెడ్డి మరణం పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. తుమ్మేటి భౌతిక కాయన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ నేతలు టిఆర్ఎస్ బిజెపి సిపిఐ, సిపిఎం, పలువురు ప్రజా సంఘాల నేతలు నివాళులు అర్పించారు.

# గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీపై ముందడుగు

## మంత్రి పొన్నం అధ్యక్షతన సమీక్షా సమావేశం



(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కన్వీనర్ గా ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచన మేరకు అందుబాటులో ఉన్న గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు, గల్ఫ్ వలసల నిపుణులు, అధికారులతో చర్చించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'అభయ హస్తం' ఎలక్షన్ మేనిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం' పేరుతో ఇచ్చిన నాలుగు హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం (చొప్పదండి), డా. మాకునూరి సంజయ్ కుమార్ (జగిత్యాల), కెఆర్ నాగరాజు (వర్ధన్నపేట), డా. ఆర్. భూపతి రెడ్డి (నిజామాబాద్ రూరల్), జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, కార్పొరేషన్ చైర్మన్లు అనిల్ ఈరవత్రి, సుంకేట అన్వేష్ రెడ్డి, నాయకులు పి. వినయ్ రెడ్డి (ఆర్మూర్), కూచాడి శ్రీహరి రావు (నిర్మల్), వెలిచాల రాజేందర్ రావు (కరీంనగర్) వలస నిపుణులు అంబాసిడర్ డా. బి.ఎం వినోద్ కుమార్, గల్ఫ్ వలస కార్మిక నాయకులు మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, లిజీ జోసెఫ్, ఫలియా, పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎన్నారై విభాగం అధికారి ఇ. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ముందుగా నాలుగు అంశాలపై ప్రభుత్వం జీఓలు తీయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు 2023 డిసెంబర్ 7 నుంచి గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం ప్రత్యేక 'ప్రవాసి ప్రజావాణి' కౌంటర్ ఏర్పాటు చేయాలని, గురుకుల పాఠశాలలలో, కళాశాలలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు అడ్మిషన్లలో ప్రాధాన్యత కల్పించాలని చర్చించారు.



# గణేష్ సన్నిధిలో ఘనంగా కుంకుమ పూజ

కొడిమ్యాల సెప్టెంబరు 14 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా కొడిమ్యా ల మండల కేంద్రములోలోని రామ కిష్టాపూర్ రోడ్ దగ్గర గల వందేమాతరం ప్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపం దగ్గర శనివారం పూజారి మధురాధాకృష్ణ శర్మ చే మహిళలు కుంకుమ పూజ చేశారు. అనంతరం భక్తులకు ఫలహారం అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బైరి వెంకటి, శ్రీనివాస్, కొమురవెల్లి రాకేష్, ఏనుగు ఆదిరెడ్డి, వందేమాతరం ప్రెండ్స్ యూత్ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):

ఎల్కతుర్తి మండల కేంద్రంలో మరణించిన అంబాల వెంకటస్వామి వారి మృతి దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.... మరణించినటువంటి అంబాల వెంకటస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని ఎల్కతుర్తి మండలం లో నిరుపేదల కుటుంబాలకు కష్టంలో తోడుగా కన్నీళ్లలో అండగా పొన్నం యువసేన అందుబాటులో ఉంటుందని పొన్నం యువసేన అనే పేరుతో నడిచే అటువంటి కార్యక్రమాలు నిరంతరం నిరుపేదల కోసమే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ మండల మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ యూత్ సీనియర్ నాయకులు రమేష్ చారి అంబాల జగన్ అంబాల మధు అంబాల కిట్టు దాట్ల సాగర్ అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

**నిమజ్జన విధులలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**సాఫీగా నిమజ్జనం పూర్తవ్వాలి**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ**

జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ అధికారులను ఆదేశించారు. శనివారం లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నెల్లుట్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ పర్యవేక్షించారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లను పట్టిష్టంగా చేపట్టెందుకు విద్యుత్తు, నీటిపారుదల, రోడ్లు భవనాలు, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులను ఆదేశించి న్నట్లు కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రాంగణంలో లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని, అలాగే విగ్రహాలు తీసుకుని వచ్చే రహదారిలో కూడా లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బ్యారికేడ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారుల తోపాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని, క్రేన్ లను తెప్పిస్తున్నామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ అధికారులకు సూచనలు ఇస్తూ.... అపశ్రుతులకు తావు లేకుండా వినాయక నిమజ్జనం సాఫీగా ముగియాలని తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంట డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ ఏసీపీ పార్థసారథి, తదితర పోలీస్ శాఖ, నీటిపారుదల రోడ్లు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భక్తితో ముక్తి పొందడం సాధ్యం


## పౌరాణికులు పాలెపు భరత్ శర్మ



ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):

కలియుగంలో ముక్తిని సాధించుటకు భక్తి ఒక్కటే ఏకైక మార్గమని శ్రీమద్భాగవత పురాణం స్పష్టం చేస్తున్నదని ప్రముఖ సంస్కృతాంధ్ర భాషా పండితుడు, పౌరాణికుడు, పాలెపు భరత్ శర్మ ఉద్ఘాటించారు. భాద్రపద మాస సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని రామలింగేశ్వరాలయంలో, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, శ్రీ శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్ర మంలో భాగంగా శనివారం భారత్ శర్మ, శ్రీమద్భాగవత పురాణ ప్రవచనం గావిస్తూ, భాగవత పురాణ శ్రవణం ముక్తి దాయకమని, శ్రద్ధతో పురాణ శ్రవణం గావించడం పురాకృత సుకృతమని కలియుగంలో ముక్తిని, తద్వారా జన్మరాహిత్యాన్ని పు పొందగల దివ్య సాధనం పురాణ కాలక్షేపమని వివరించారు. అశాంతి, అహింస పేట్రేగిపోతున్న ప్రస్తుత సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. భాగవత తదంతర్భాగ విషయాలను, సవివరంగా, తాత్విక నేపథ్యాన్ని సోదాహరణంగా, మృదు మధురంగా పండిత పామరులకు అర్ధ మయ్యే రీతిలో వ్యాఖ్యానం గావించారు. పూర్వం శ్రీశుక యోగీంద్రుడు పరీ క్షిన్మహారాజుకు భాగవత శ్రవణం గావిస్తుంటే, దేవతలు అమృత కలశాన్ని తీసుకువచ్చి ప్రాయోపవిష్టుడైన పరీ క్షిత్తు వద్దకు ఏతెంచి, ప్రాపస్యాయోవయం సర్వే శ్రీమద్భాగవతామృతం అంటూ, మా వద్ద గల అమృతాన్ని మీకిస్తాం, మీవద్దగల భాగవతసుధను మాకివ్వమని దేవతలు కోరినట్లు వివరించారు. భాగవతం అమూల్య రత్నమని, అమృతం విరిగిన గాజు ముక్కలతో సమానమని పరీక్షిత్తు దేవతలకు సమాధానమిచ్చినట్లు నుడివారు. వైకుంఠ వాసుడైన మహావిష్ణువు ఆర్తత్రాణ పరాయణుడని, తనను నమ్మినవారి విశ్వాసాన్ని వమ్ము చేయక నిరంతరం ఆదుకునే దీన జన రక్షకుడని ఉద్ఘాటించారు. ప్రధానంగా వామనావతార ఘట్టాన్ని కమనీయ వ్యాఖ్యానంతో వీనులకు విందుగా వివరించారు. వందలాది శ్రోతలు పురాణ శ్రవణంలో భాగస్వాములైనారు. సప్తాహ ప్రవచన కార్యక్రమంలో భాగంగా అంతకు ముందు పరమ భాగవతోత్తములు పరీక్షిత్తు మహారాజు ప్రాయోపవిష్టుడై శ్రీశుకాచార్యులను ప్రశ్నించుట, క్రమముక్తి, సద్యోముక్తి, భాగవత లక్షణాలు, బ్రహ్మసృష్టి, స్వాయంభువ మనువు శతరూపుల జన్మ, హిరణ్యాన్ని వరాహరూపంలో సంహ రించుట, స్వాయంభువ మనువు కుమార్తె దేహహుతి, కర్దముల వివాహం, కపిలావతారం, కపిలుడు తల్లికి సాంఖ్య, యోగ, తదితర శాస్త్రాల తత్వాన్ని ఉపదేశించుట, దేవ హుని ముక్తి, దక్షయజ్ఞం, ధృవోపాఖ్యానం, తదితర ప్రధాన ఘట్టాల విశేషాలను సందర్భోచితంగా వివరించారు.





ముషీరాబాద్ గంగపుత్ర కాలనిలో గంగపుత్ర వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన గణపతిని దర్శించుకున్న తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా




## ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్ లో చిన్నారి విద్యార్థులు

సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం నర్సరీ, ఎల్.కే.జీ, యూ.కే.జీ. చిన్నారి విద్యార్థులకు ఫ్రూట్స్, వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు వివిధ రకాల పండ్ల ఆకారంలో అలంకరించుకొని పాఠశాలకు వచ్చారు. వివిధ పండ్లతో స్టాల్స్ ను ఏర్పాటు చేసిన టీచర్లు, పండ్లు, వాటి రకాలు, వాటి పోషక విలువలలను చిన్నారులతో పాటు వారి పేరేంట్స్ కు వివరించారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ%ౌ%.జంక్ ఫుడ్డు, చాక్లెట్స్, చిప్స్ లాంటి పదార్థాలను తినడం తగ్గించి, పండ్లు తినాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ జ్యోతి, బోధన సిబ్బంది విజయ, పుష్పలత, స్టూడెంట్స్, పేరేంట్స్ పాల్గొన్నారు.



## నిధులిచ్చి జగిత్యాల అభివృద్ధికి సహకరించండి

### ముఖ్యమంత్రి ని కోరిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా మారడం తో జగిత్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందు తోందని నిదులిచ్చి జగిత్యాల అభివృద్ధికి కృషిచేయాలని జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. శనివారం తాజా మునిసిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు మెట్ట బట్టి, గిరి నాగభూషణం తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల జిల్లా ఏర్పాటు కావడం తో జగిత్యాల పట్టణం వేగం విస్తరిస్తూ అభివృద్ధి చెందు తోందన్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల పట్టణ, నియోజకవర్గం వర్గ అభివృద్ధి కోసం నిధులవసరమని నిదులిచ్చి జగిత్యాల అభివృద్ధి కి సహకరించాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందని దీనికి సి. ఎమ్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు.




## 68వ ఎస్.జి. ఎఫ్. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బహుమతి ప్రధానోత్సవం

జమ్మికుంట (ప్రజామంటలు)
68 వ ఎఫ్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ బహుమతి ప్రధానోత్సవం జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నందు జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సిఐ కోరుకంటి రవి గారు, ట్రస్మా మండల అధ్యక్షులు సంపత్ రావు బాలుర హెచ్ఎం సదానందం జమ్మికుంట ఎస్.జి. ఎఫ్. సెక్రటరీ శ్రీలత జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ సుధాకర్, అధ్యక్షులు సొల్లు సారయ్య మరియు వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ సిఐ రవి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు తప్పకుండా శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని అందుకుగాను ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు ఆటలలో పాల్గొనాలని సూచించారు. తర్వాత మండల స్థాయిలో పాల్గొన్న మొదట మరియు రెండవ బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.



## జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో ఘనంగా ఓనం పండుగ వేడుకలు

జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ అయిన ఓనం పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు మాట్లాడుతూ " ఓనం ఆధునిక కాలంలో కూడా ఇంకా జరుపుకునే ఒక ప్రాచీన పండుగ. ఓనం దక్షిణ భారత రాష్ట్రమైన కేరళ లో అతిపెద్ద పండుగ. ఇది మలయాళీ కాల గణనములో మొదటి నెల అయిన చింగంలో (ఆగస్టు, సెప్టెంబర్) వస్తుంది. ఈ పండుగ మహాబలి ఆ ప్రాంతమునకు తిరిగి రావడాన్ని సూచిస్తుంది. ఈ పండుగ 10 రోజులపాటు కొనసాగుతుంది. ఇది కేరళ యొక్క ఆచారాలు, సాంప్రదాయాలు వంటి అనేక అంశాలతో ముడిపడి ఉంది అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా కేరళ ఉపాధ్యాయుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికరావు, అజిత, కేరళ ఉపాధ్యాయులు మోలి బీజు , రాజేష్, అనురాజ్, మోబిన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహిళల రక్షణకి షి టీమ్

### ఎస్సి, ఎస్టీ మహిళా వెల్ఫేర్ హాస్టల్ జగిత్యాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలను అవగాహన కార్యక్రమం

జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సి, ఎస్టీ మహిళా వెల్ఫేర్ హాస్టల్ జగిత్యాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఏఎస్ఐ మాట్లాడుతూ.. మహిళలు రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్, ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ గా భీమ సంతోష్, వైస్ చైర్మన్ గా పురపాటి రాజిరెడ్డిల ప్రమాణ స్వీకారం

గొల్లపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ గా మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమా సంతోష్ శనివారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని నిర్వహించగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటీ మినిస్టర్ శ్రీధరబాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరి సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా భీమా సంతోష్, వైస్ చైర్మన్ గా పురపాటి రాజిరెడ్డి తో పాటు డైరెక్టర్ లుగా కొక్కుల జలేంధర్, ఓరగంటి తిరుపతి, ఊటూరి అనూష, జక్కుల దస్తగిరి,గుంటుకుల నర్సయ్య, ఉట్కూరి సురేందర్రె రెడి,నక్క రాజయ్య, అత్తన శివయ్య, జేరిపోతుల కొమురయ్య, ఎస్కిగంగమియా,కట్ట లక్ష్మణ్ రావు, చాడ సత్తయ్య లచే డైరెక్టర్ పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు ముఖ్య అతిథిలతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండలం లోని మాజీ సర్పంచ్ లు ప్రజాప్రతి నిధులు, నాయకులు యువకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# వరద బాధితులకు అండగా నిలిచిన టీడీఎఫ్

### మంత్రి చేతుల మీదుగా బాధితులకు సాయం అందచేత

సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
భారీ వరదల నేపథ్యంలో తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టీడీఎఫ్) మరోసారి మానవత్వం చాటుకుంది. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం . ఖమ్మం రూరల్, దాన్వాయిగూడెం గ్రామాల్లో వరద సహాయక చర్యలు చేపట్టింది. మున్నేరు వాగు పక్కన ఉన్న దానివాయి గూడెంలో నీట మునిగిన ఇండ్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు .భారీ వరదల వల్ల ఇంటిలోని ప్రతి వస్తువును కోల్పోయిన నిరుపేదలకు ఆహారం, కిరాణా సామాను పంపిణీ చేశారు. టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో టీడీఎఫ్ వాలంటీర్లు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి వరద బాధితులకు ఆహారం. నిత్యవసర కిరాణా సరుకులు పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీద ఫేస్ -2 సహయ పనులు శ్రీకారం చుట్టారు. ఇలాంటి కష్టకాలంలో పేదలను ఆదుకోవడానికి ముందుకొచ్చిన టీడీఎఫ్ ఎన్నారై ప్రతినిధులను మంత్రి అభినందించారు. కష్టకాలంలో తమకు నిత్యవసరాలు అందించిన టీడీఎఫ్కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్టేషనరీ, ప్రాథమిక మందులు, బట్టలు అందించమని టీడీఎఫ్ ని అభ్యర్థించారు. ఇంటి ఎలక్ట్రికల్లు రిపేర్ చేయాలని, కొన్నింటిని భర్తీ చేయాలని వేడుకున్నారు. వైరింగ్ వ్యవస్థలు, గృహ ఎలక్ట్రికల్ ఉపకరణాలు వరదల వల్ల వారి ఇళ్ళు మునిగిపోవడం వల్ల దెబ్బతిన్నాయి. ఈ అభ్యర్థనలను త్వరలో నెరవేరుస్తామని టీడీఎఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ వినీల్ తెలిపారు. కష్ట సమయాల్లో నిరుపేదలను సమకూర్చేందుకు టీడీఎఫ్-యూఎస్ఏ, టీడీఎఫ్ కెనడా, టీడీఎఫ్ యూకే, యూరప్ వంటి వివిధ దేశాలకు చెందిన టీడీఎఫ్ చాప్టర్లతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. కష్ట సమయాల్లో తమ మాతృభూమి తెలంగాణకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి సహాయం చేసినందుకు




దేశంలోని అన్ని ఛాప్టర్లకు టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వరద సహాయక శిబిరాలను అమలు చేయడం కోసం విరాళాలు అందించిన ఎన్నారైలకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మల్లేష్ కృష్ణ యాదయ్య ప్రియా హిందూ ప్రియ వర్ష మేఘన పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్

### శనిగరపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్కతుర్తి



ఎల్కతుర్తి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల నాయకులను కించపరిచే రీతిగా మాట్లాడినందుకు కాంగ్రెస్ నాయకుల మండిపాటు మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ ఇందిరమ్మ రాజ్యము అంటూ ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన పై ధ్వజం. ఆరోపణలు చేశారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ప్రజా పాలన అంటే ప్రజల స్వేచ్ఛను టిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్లో బహిరంగంగా పత్రికా ముఖంగా బహిరంగంగా పోలీస్ అధికారులను విమర్శలు చేస్తూ మరియు ప్రభుత్వ క్యాబినెట్ సీఎం ను తప్పుడుగా చేయనిది చేసినట్లుగా నిత్య నిర్బంధంలో ఉన్నట్లు నీతి నిజాయితీ లేని మీ చేష్టలు ప్రజలు ప్రత్యక్షంగా మీడియా పత్రికల్లో చూస్తున్నారు ఇకనైనా మీ అబద్ధాలను తప్పుడు కూతలు మానుకోండి గత 9 సంవత్సరాల ఆరు నెలలు టిఆర్ఎస్ కెసిఆర్ పాలన ప్రజా వ్యతిరేక పాలన ప్రజలు తమ సమస్యలను చెప్పుకోలేని నిర్భాగ్య పరిస్థితి ప్రతిపక్షాలు అధికారులకు సమస్యలు తెలియపరచడానికి అవకాశం లేకుండా హౌస్ అరెస్టులతో నిత్యం పోలీస్ స్టేషన్లో ఇబ్బందులకు గురిచేసిన దీనిలో భాగస్వామ్యమైనటువంటి మీరు అరికపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నట్లు తెలియని స్థితిలో మీరు ఉన్నారు ఎందుకంటే గతంలో గెలిచిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను బహిరంగంగా పశువుల సంతలో పశువుల్లాగా కొనుగోలు చేసి ప్రతిపక్ష పాత్ర లేకుండా నిర్వీర్యం చేసిన చరిత్ర మీది కాదా... నేడు కాంగ్రెస్ పార్టీలో అవకాశం కావాలని స్వచ్ఛందంగా ప్రతివారు సిద్ధంగా ఉన్నారు ఎందుకంటే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు ప్రజా పాలన అమలు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి క్యాబినెట్ మినిస్టర్స్ పాలనలో ప్రతివారు భాగస్వామ్యం కోరుకుంటున్నారు. కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవిత సతీష్ కుమార్ లను నమ్ముకుంటే మాకు రాజకీయ శూన్యం తప్పదని మీ సహచరులు మీ సహోదరులు మీ కుటుంబ బంధువులు కలిసి రావడం మీరు వ్యక్తులుగా మిగిలిపోవడం సీఎం రేవంత్ రెడ్డి పేరుకు గడగడలాడిపోతున్న మీ పరిస్థితి చూస్తుంటే ప్రతివారు నవ్వుకొక తప్పడం లేదు... హుస్నాబాద్ అసెంబ్లీ మాజీ శాసన సభ్యులుగా అభివృద్ధిని మరిచిపోయి ప్రజా సమస్యలు పట్టింపు చేయని మీరు. గౌరవ నీయులు హుస్నాబాద్ అసెంబ్లీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రావణా శాఖ అండ్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నగారు నేడు హుస్నాబాద్ ప్రధాన కూడలి ఎలుకతుర్తి రూపురేఖలే మార్చుతున్నారు అభివృద్ధికి ముందు భాగంలో హుస్నాబాద్ నిలుస్తుంది.. బీసీ కుల గణన అసెంబ్లీలో తీర్మానం చేయించారు అలాగే గౌరవెల్లి ప్రాజెక్టుకు 437 కోట్ల రూపాయలు కేటాయింపు మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు మినిస్టర్ గా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు ప్రజా సంక్షేమానికి అనుగుణంగా సమయపాలన లేకుండా మార్నింగ్ మొదలుకుంటే అర్ధరాత్రి వరకు ప్రజలతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరాంతర కృషి చేస్తున్నపొన్నం ప్రభాకర్ అన్న ద్వారా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రం లోనే ఒక ప్రత్యేకత సాధించింది అనేది ప్రతి తెలుగు ప్రజలు గుర్తించారు. తెలంగాణలో హుస్నాబాద్ ప్రత్యేకత దిక్సూచి తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారు. హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి సేవ చేసి చూపిస్తా

### ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వస్తున్నా
### పట్టభద్రులకు న్యాయం జరిగేలా పనిచేస్తా
### కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని ఆశిస్తున్నా
### అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి



హుజురాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
రాబోయే పట్టబద్దుల ఎన్నికల్లో తనకు పట్టభద్రులు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే సేవచేసి చూపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ల ఎన్ రోల్ కార్యక్రమం మొదలుపెట్టానని, డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన పట్టబద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓట్లు ఉన్న అభ్యర్థి కూడా మరోసారి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 20 లక్షల మంది పట్టబద్రులు ఉన్నారని, కేవలం లక్ష మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని మిగతా వారందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల అభివృద్ధి కోసం తాను గెలిచిన తర్వాత వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను చూసి ఆకర్షితునుడై కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నానని అన్నారు. యుపిఎస్సి తరహాలోనే టీపీఎస్సీలో కూడా ఖచ్చితమైన జాబ్ క్యాలెండర్ అమలయ్యేలా చూస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెండింగ్లో ఉన్న డిఏ గురించి మాట్లాడి అమలయ్యేలా చూస్తానని, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా 12 నెలల జీతం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఆరోగ్య భరోసా ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను కూడా ఇప్పించేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. దీంతోపాటు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో, యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయని వాటన్నింటిని హైడ్రా తరహాలో తిరిగి తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. తను కేవలం సేవ భావంతోనే రాజకీయాలలోకి వస్తున్నానని 2018 లోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. ఆ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నానని ఒకవేళ రాకపోయినా ఇండిపెండెంట్గా నైనా పోటీ చేస్తానని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ముంబై నటి జత్వానీ ఫిర్యాదు

### వైకాపా నేత విద్యాసాగర్‌పై కేసు

విజయవాడ,సెప్టెంబర్14 (ప్రజామంటలు):
ముంబయి నటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనను అక్రమంగా నిర్బంధించి, చిత్ర హింసలకు గురి చేశారని తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి ముంబయి నటి శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్, మరికొందరిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ముంబయి నటి శనివారం కూడా ఇబ్రహీంపట్నం పీఎస్‌కు వెళ్లి కేసుకు సంబంధించిన వివరాలు అందజేశారు. జత్వానీ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ఆమెను వేధించిన పోలీసులపై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయి. విజయవాడలో పనిచేసిన అప్పటి ఏసీపీ హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణలను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. హనుమంతరావు జత్వానీ కేసు తర్వాత బదిలీల్లో భాగంగా కాకినాడ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆమె పోలీసు కస్టడీలో ఉన్న సమయంలో మళ్లీ ప్రత్యేకంగా విజయవాడ వచ్చి ఆమె ఇంటరాగేషన్‌లో కీలక పాత్ర వహించారు. దర్యాప్తు అధికారిగా ఉన్న సీఐ సత్యనారాయణ కేసు పూర్వపరాలు పరిశీలించకుండానే ఉన్నతాధికారులు చెప్పారంటూ కేసు నమోదు చేసి ఆగమేఘాలపై అరెస్టు చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన ఐపీఎస్‌లు పి.సీతారామాంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలపై చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధమైంది. నేడో రేపో ప్రభుత్వ నిర్ణయం వెలువడే అవకాశముందని సమాచారం.

# ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు

### ఇంకెంతకాలం ప్రతిష్టంభన కొనసాగిస్తారు
### సొంత రాష్ట విద్యార్థులను నాన్ లోకల్ చేస్తారా
### ప్రభుత్వానికి మాజీమంత్రి కెటిఆర్ సూటిప్రశ్న



హైదెరాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
రాష్ట్రంలోఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వైద్య విద్యను అభ్యసించాలని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థుల జీవితాలతో ఏమిటీ చెలగాటమని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంటే.. తెలంగాణలో మాత్రం ఇంకెంత కాలం ఈ సందిగ్ధమని నిలదీశారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. విద్యార్థులను ఆగం చేసి.. ఇంకెంత కాలం దీన్ని సాగదీస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలను నాన్ లోకల్స్ గా మార్చి, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పెద్దపీట వేసే జీవో 33 అమలు కోసం కాంగ్రెస్ సర్కారు ఎందుకింత మొండిపట్టు పడుతోందని నిలదీశారు. స్థానికతను నిర్ధారించే విషయాన్ని ప్రభుత్వం ఎందుకింత వివాదాస్పదం చేస్తోందని అడిగారు. రోజురోజుకూ ఇంకా ఎందుకు న్యాయపరమైన చిక్కుల్లోకి నెడుతోందని ప్రశ్నించారు. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలు కంటున్న వేలాది మంది తల్లిదండ్రుల ఆకాంక్షలను దెబ్బతీసే గొడ్డలిపెట్టు లాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఇకనైనా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సమైక్య రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే.. స్వరాష్ట్రంలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుని వాటి సంఖ్యను 34కు పెంచుకున్నది ఇందుకేనా అని ప్రశ్నించారు. జిల్లాకో మెడికల్ కాలేజీ నినాదాన్ని బీఆర్ఎస్ హయాంలో నిజం చేస్తే.. కాంగ్రెస్ సర్కారు రాగానే దారుణంగా నీరుగారుస్తోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఎంబీబీఎస్ ను సీట్లను ఏకంగా 8915కు పెంచుకుని రాష్ట్రాన్ని డాక్టర్ల ఫ్యాక్టరీగా తీర్చిదిద్దితే, ఆ సమున్నత లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. నాటి కేసీఆర్ విజన్‌కు.. నేటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో గ్రహణం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నీట్ అడ్మిషన్లలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. ఆలిండియా కోటా కింద రెండో రౌండ్‌కు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. కొత్తగా కాలేజీలు మంజూరైన నేపథ్యంలో గడువును పెంచారు. ఇందులో తెలంగాణ నుంచి నాలుగు కాలేజీలు ఉన్నాయి. మహేశ్వరం, మెదక్, కుత్బుల్లాపూర్, యాదాద్రిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఆలిండియా కోటా కింద 28 సీట్లను రిజర్వ్ చేశారు.




# గోవిందపల్లె ఆవరణలో ఐఈసి క్యాంప్ ఏర్పాటు

గొల్లపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
పద్మపాని సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని గోవింద పల్లె గ్రామపంచాయతీ ఆవరణలో ఐఈసి క్యాంప్ ఏర్పాటు చేశారు. లింక్ వర్కర్ సమీరా మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో హెచ్ఐవి సుఖ వ్యాధులు లక్షణాలు వాటి నివారణ మార్గాల గురించి మరియు టీబి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుదర్శన్, మహిళా సంఘాల సిఐలు కారోబార్ దామోదర్, పాల్గొన్నారు.



# పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

మల్లాపూర్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలీ యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం అంగరంగ వైభవంగా పురోహితులు దేశిరాజ్ సంతోష్ మంత్రోచ్చరణల మధ్య కుంకుమ పూజలను కన్నుల పండువగా జరిపారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. ఇక్కడ నిర్వహకులు సిరిపురం వినోద్, పోతు సురేష్, కొక్కుల నాగరాజ్, సిరిపురం రమేష్, సిరిపురం వసంత్, సంతోష్, ఐటీ సభ్యులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 'గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంశంపై సచివాలయంలో సమావేశం



హైదెరాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):
ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశానుసారం 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'అభయ హస్తం' ఎలక్షన్ మేనిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంశంపై బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు, గల్ఫ్ వలసల నిపుణులు, అధికారులతో సచివాలయంలో సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వర్దన్ పేట్ ఎమ్మెల్యే నాగరాజు.

# స్టీల్‌ప్లాంట్‌పై విజయసాయి రాజకీయాలు ఘాటుగా విమర్శించిన ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం,సెప్టెంబర్14(ప్రజామంటలు):
ప్రతిదాన్ని రాజకీయం చేయడం రాజ్యసభ సభ్యులు విజయసారెడ్డికి అలవాటుగా మారిపోయిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. సింహాచలం వరాహ నరసింహస్వామిని గంటా శ్రీనివాసరావు శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ వ్యవహారంలో రాజ్యసభ సభ్యులు విజయసారెడ్డి చేసిన ట్వీట్‌పై ఎమ్మెల్యే స్పందించారు. విజయసాయిరెడ్డి పరిస్థితి దురదృష్టకరంగా మారిందన్నారు. గత ప్రభుత్వంలో తాను స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పీకర్ ఫార్మేట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. స్పీకర్ ఆమోదించడం కూడా జరిగిందన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ పార్టీ ఎంపీగా ఉన్న విజయ్ సాయి రెడ్డి రాజీనామా చేయలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ఎ÷–లాంట్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రమంత్రి కుమారస్వామిని రప్పించి... స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని స్పష్టం చేశారని తెలిపారు.స్థానిక ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటీకరణ కాకుండా శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. విజయసాయిరెడ్డి రాజకీయాలు చేయాలనుకుంటే.. వేరేలా చేసుకోవడం మంచిది అంటూ హితవుపలికారు. విజయసాయి రెడ్డికి స్టీల్ ప్లాంట్ వ్యవహారంపై చిత్తశుద్ధి ఉంటే ఆనాడే రాజీనామా చేసి ఉంటే బాగుండేదన్నారు. విజయసాయిరెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# దశాబ్దాల తరవాత దోడాకు ప్రధాని



## ఎన్నికల ప్రచారం కోసం కదిలిన మోడీ

### దోడాలో ఎన్నికల సభతో రికార్డు

శ్రీనగర్,సెప్టెంబర్14 (ప్రజా మంటలు): ప్రధానిగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వినూత్న నిర్ణయాలతో దూసుకు పోతున్న ప్రధాని నరేంద్రమోదీ మరో సంచలనానికి తెరతీసారు. ఎర్రకోటపై బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ ప్రొటెక్షన్ లేకుండానే గత 11 ఏళ్లుగా ప్రసంగిస్తూ వస్తున్న మోదీ.. ఇప్పుడు జమ్ము కశ్మీర్‌లో అత్యంత సున్నిత ప్రాంతమైన దోడా జిల్లా ఎన్నికల ర్యాలీలో శనివారం పాల్గొన్నారు. కాశ్మీర్‌లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలకు అన్ని పార్టీలు తమ పూర్తి బలాన్ని ఇచ్చాయి. బీజేపీ కూడా మిషన్ 50లో నిమగ్నమై ఉంది. ఈ లోయ ప్రాంతంలో కమలం వికసించాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తర్వాత ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ కశ్మీర్ నుంచి ఎన్నికల సందడి చేస్తున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు దోడాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించి చరిత్ర సృష్టించారు. నాలుగు దశాబ్దాల తర్వాత అంటే 45 ఏళ్ల తర్వాత ఓ ప్రధానమంత్రికి ఇదే తొలి ర్యాలీ కావడం విశేషం. 1979లో ఇందిరా గాంధీ దోడాలో ర్యాలీ నిర్వహించారు. దోడా అనేక దశాబ్దాలుగా తీవ్రవాదంతో ప్రభావితమైంది. ర్యాలీకి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ర్యాలీ జరిగే ప్రదేశాన్ని డ్రోన్లతో పర్యవేక్షించారు. దీని కోసం మొత్తం కాంప్లెక్స్‌ను సీల్ చేశారు. పరిసర ప్రాంతాల్లో భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. దోడాలో ప్రధాని ర్యాలీ చీనాబ్ ప్రాంతంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. దోడా చీనాబ్ ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. చీనాబ్ ప్రాంతంలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అవి దోడా, దోడా వెస్ట్, భదర్వా, కిష్త్వార్, ఇంద్రవాల్, పదర్-నాగసేని, రాంబన్, బనిహాల్. బీజేపీ మిషన్ 50కి అన్ని సీట్లు కీలకం. జమ్మూలోని మొత్తం 43 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తోంది. గతంలో 1979లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఇక్కడ సమావేశం నిర్వహించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల మధ్య పక్కనే ఉన్న కిష్త్వార్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. చీనాబ్ ప్రాంతంగా పేరొందిన జమ్మూ కశ్మీర్‌లో ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ 13 రోజుల్లో మూడు ఎన్నికల ర్యాలీలు నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలు జమ్మూ కశ్మీర్‌లో మిషన్ 50 గమ్యాన్ని చేరుకోవడానికి బీజేపీ ప్లాన్ చేస్తుంది. ఈ ర్యాలీల ద్వారా బీజేపీ ప్రత్యర్థుల దుష్ప్రచారానికి మోదీ కౌంటర్ ఇచ్చారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదీల్లో జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత జమ్మూకశ్మీర్‌లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అందువల్ల బీజేపీతో సహా ఇప్పటి వరకు ఇక్కడ అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకమని చెప్పవచ్చు. ప్రధానమంత్రి మోదీ మూడు ర్యాలీలు బీజేపీ తన మిషన్‌ను పూర్తి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. మొదటి దశ ఓటింగ్ సెప్టెంబర్ 18న, రెండో, మూడో దశ ఓటింగ్ సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి. ఆగస్ట్ 31న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని తర్వాత ప్రధాని మోదీ జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

దోడా తర్వాత ప్రధాని మోదీ హర్యానాకు వెళ్లనున్నారు. మోదీ ఈ బహిరంగ సభతో ఆ రాష్ట్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించనున్నారు. ఆర్టికల్ 370 రద్దు సహా ఇతర అంశాలు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించనుండగా.. దాదాపు పదేళ్ల తర్వాత జమ్ముకశ్మీర్‌కు ఎన్నికలు జరగనుండగా.. అవి మూడు దశల్లో జరగనున్నాయి. జమ్ము మొదటి నుంచి భారతీయ జనతా పార్టీకి స్ట్రాంగ్ హోల్డ్‌గా ఉండగా.. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 25 స్థానాల్లో విజయం సాధించింది. ఆ తర్వాత ఇప్పుడే శాసనసభ ఎన్నికలు జరగనుండగా.. బీజేపీ తమపట్టు నిలుపుకునేందుకు మోదీ బహిరంగసభ ఉపకరిస్తుందని అక్కడి నేతలు ఆశిస్తున్నారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు సహా ఆ రాష్ట్రానికి ప్రత్యేకపతిపత్తి ఎత్తేసిన తర్వాత జరుగుతున్న తొలిసారి జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశం యావత్ ఈ ఎన్నికలను ఆసక్తిగా గమనిస్తోంది. జమోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో మార్పులు చోటుచేసుకోగా..లాల్‌చౌక్‌పై దాదాపు 73 ఏళ్ల తర్వాత భారత జెండా ప్రజల మధ్య ఎగురేయడం చాలా గొప్పవిషయంగా రాజకీయ విశ్లేషకులు చెబుతారు. మోదీ దేశంలో ఎన్నో ప్రాంతాలకు వెళ్లిన మొదటి ప్రధానిగానూ రికార్డు సృష్టించారు. లక్ష దీవులకు వెళ్లి కుర్చీ వేసుకుని తీరంలో కూర్చుంటేనే.. మాల్దీవుల టూరిజం కూసాలు కదిలి పోయాయి. అప్పటి వరకూ చైనా పంచన చేరి భారత్‌ను ఇబ్బంది పెడుతూ వస్తున్న మాల్దీవుల సర్కారు.. దెబ్బకు దెయ్యం వదిలి దారికి వచ్చింది. తొలిసారి ప్రధానిగా ఎన్నికైన తర్వాత 2015లో ఆఫ్ఘనిస్థాన్‌కు వెళ్లిన మోదీ.. కాబూల్ నుంచి ఆకస్మికంగా లాహోర్ వెళ్లడం అప్పట్లో సంచలం సృష్టించింది.



# ఏకెజి భవన్‌కు ఏచూరి భౌతిక కాయం

### దివంగత నేతకు లెఫ్ట్ నేతల నివాళి

### నివాళి అర్పించిన సోనియా తదితర నేతలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 (ప్రజా మంటలు): కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ, జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు.కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు.మధ్యాహ్నం 3 గంటలకు అక్కడి నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగిస్తారు.ఎయిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. సాయంత్రం 4 గంటల వరకు జెఎన్‌యులో నివాళు లర్పించే కార్యక్రమం ొనసాగింది. ఆ తరువాత ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసానికి తరలించారు.





# పార్టీ బలోపేతంపై జగన్ దృష్టి

### నలుగురు అధికార ప్రతినిధుల నియామకం - రోజా, యాంకర్ శ్యామలకు చోటు

అమరావతి,సెప్టెంబర్14(ప్రజా మంటలు): ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులకు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజక వర్గాల ఇన్‌ఛార్జీలకూ స్థానచలనం కల్పించారు. తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్‌కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అధికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైసీపీ అధికార ప్రతినిధుల లిస్ట్ విడుదలైంది. అందులో మాజీ మంత్రి రోజా, యాంకర్ శ్యామల కూడా ఉన్నారు. మహిళా కోటాలో వారిద్దరికీ ప్రయారిటీ ఇచ్చారు జగన్. ఇప్పటికే వారికి ఫైర్ బ్రాండ్లు అనే పేరుంది. గత ఎన్నికల సమయంలో రోజా, శ్యామల.. ఇద్దరూ చంద్రబాబు, పవన్‌ని బాగా టార్గెట్ చేశారు. ఇప్పుడు కూడా వారికి అదే పని అప్పజెప్పారు జగన్. అధికార ప్రతినిధులుగా వైసీపీ నలుగురు పేర్లను ప్రకటించింది. భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్, రోజా, శ్యామల ఇందులో ఉన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో కీలక పదవుల్ని భర్తీ చేస్తున్న జగన్, తాజాగా అధికార ప్రతినిధుల విషయంలో వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పదవులు లేకపోయినా పార్టీ వాయిస్ ని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్.. వినిపిస్తున్నారు. వీరికి తోడు ఇప్పుడు అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. ఇటీవల పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న రవిచంద్రారెడ్డి సాక్షి ఛానెల్ లో పార్టీ పెద్దలను విమర్శించి కలకలం రేపారు. సజ్జల రామకృష్ణారెడ్డిని ఆయన టార్గెట్ చేశారు. ఆ తర్వాత ఇతర యూట్యూబ్ ఛానెల్లలో కూడా అలానే మాట్లాడారు. దీంతో పార్టీ అలర్ట్ అయింది. రవిచంద్రారెడ్డిని దూరం పెట్టింది. మీడియా ఛానెళ్లలో చర్చలకు వెళ్లేవారి లిస్ట్ ని ప్రకటించింది. ఈ జాబితాలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు.. వీరితోపాటు మరో 14 మంది పేర్లు ఉన్నాయి. వీరు మినహా ఇంకెవరూ వైసీపీ తరపున ప్యానెల్ డిస్కషన్స్ లో పాల్గొనకూడదని ఆదేశాలిచ్చారు. తాజాగా పార్టీ తరపున ప్రెస్ మీట్లు పెట్టేందుకు అధికారికంగా ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి రోజా ఇటీవల పార్టీతో కాస్త గ్యాప్ మెయింటెన్ చేస్తున్నట్టు పుకార్లు ఉన్నాయి. ఆమధ్య ఢిల్లీలో జరిగిన ధర్నాకు కూడా ఆమె హాజరు కాలేదు. ఆ తర్వాత విదేశీ యాత్రలో ఉండగా విడుదలైన ఆమె ఫోటో ఒకటి వైరల్ గా మారింది. తాజాగా విజయవాడ వరదలపై రోజా చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులంతా జగన్ ని కలిశారు. రోజా కూడా ఆ మీటింగ్ లో ఉన్నారు. ఆ మీటింగ్ తర్వాతే రోజా పేరుతో కూడిన అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. యాంకర్ శ్యామల గత ఎన్నికల సమయంలో వైసీపీ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ పై ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. వైసీపీ ఓటమి తర్వాత కూడా ఆమె పార్టీతోనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమెకు జగన్ కీలక పదవి ఇవ్వడం విశేషం. సినీ ఇండస్ట్రీలో ఉన్న శ్యామల వైసీపీ స్పోక్స్ పర్సన్ గా ఉంటే.. అటు మెగా ఫ్యామిలీకి, ఇటు నందమూరి ఫ్యామిలీకి కూడా వ్యతిరేకంగా మాట్లాడాల్సిన సందర్భాలు రావొచ్చు. కానీ ఆమె ప్రతిపక్షంలో ఉన్న వైసీపీతోనే కలిసి నడిచేందుకు నిర్ణయించుకున్నారు. మరి పార్టీ వాయిస్ ని ఆమె ఎంత గట్టిగా వినిపిస్తారనేది ముందు ముందు తేలిపోతుంది.





# చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు అప్రోచ్ రోడ్డు

### పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్



హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజా మంటలు): త్వరలో ప్రారంభమయ్యే చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సిఎం రేవంత్‌కు లేఖ రాశారు. దీంతో ఆమె ఇక్కడ రోడ్డు పనులు పరిశీలించారు. రైల్వే టర్మినల్ అభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలోచర్లపల్లి భరత్‌నగర్ కాలనీ వైపు ఉన్న ప్రధాన అప్రోచ్ రోడ్డుతోపాటు మహాలక్ష్మీనగర్ వైపు ఉన్న 40 అడుగుల రోడ్డును పరిశీలించారు. రైల్వే టర్మినల్‌ను అనుసంధానించే అన్ని రోడ్లను పరిశీలించి, రోడ్డు వెడల్పునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణకు గాను రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్న టీజీఐఐసీకి స్థలంతోపాటు ఇతర భూముల సేకరణ, ఇళ్ల స్థలాల మార్కింగ్ తదితర ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని.. ప్రైవేటు ఇళ్లు, స్థల యజమానులు సహకరించాలని కోరారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com